ఇంటర్నెట్ లో వార్తలు చదివేందుకు వెబ్ ఫీడ్స్

కమ్యూనికేషన్ టెక్నాలజీ, ఈ శతాబ్దపు అభివృద్ధులన్నిటిలోకి ముఖ్యమైనది. ఈ టెక్నాలజీల సహాయంతో క్షణక్షణం మారుతున్న ప్రపంచ విశేషాలను తెలుసుకోవడనికి ఇప్పుడు మనకెన్నో మార్గాలు ఉన్నాయి. ఇందులో, ఇంటర్నెట్ కు చాలా ప్రాముఖ్యత ఉంది. వార్తా విశేషాలను తెలియచేసె టీవీ, రేడియో, పత్రికల కంటే ఇంటర్నెట్ చాలా శక్తివంతమైనది. ఎందుకంటే, ఇంటర్నెట్ ద్వారా మనం మనకి కావలసినటువంటి విశేషాలను మాత్రమే తెలుసుకోవచ్చు. మనకి ఆసక్తి ఉన్న విషయాల గురించి కూలంకుషంగా తెలుసుకోవచ్చు. అంతే కాదు, ఈ వార్తలను మన తీరుబాటు వేళల్లొ చదువుకోవచ్చు. బీ.బీ.సీ.(bbc.co.uk), సీ.ఎన్.ఎన్. (cnn.com) వంటి వార్తా వెబ్సైట్లలో తాజా వార్తలే కాకుండా, ఆ వార్తా అంశానికి సంబందించిన ఇతర విశేషాలు, పూర్వ సమాచారం, చరిత్ర కూడా తెలుసుకోవచ్చు.

ఒక తాజా వార్తలే కాదు, టెక్నాలజీ, ఆటలు, సైన్, ఫ్యాషన్ వంటి రంగాలకు సంబందించిన వార్తలను ప్రత్యేకంగా తెలియచేసే వెబ్సైట్లు ఇంటర్నెట్ లొ కోకొల్లదిగా ఉన్నయి. ఐతే, మనకి ఆశక్తి గల విషయాలకు సంబందించిన సరికొత్త వార్తలు తెలుసుకోవడానికి ఈ వెబ్సైట్లన్ని ఎల్లప్పుడు సందర్శించడం కానీ, వార్తా updates కోసం వీటిని ప్రతీ గంట బ్రౌజ్ చేయటం కానీ వీలుపడే పని కాదు. అలా చేసినా, అది సమయాన్ని వృధా చేయడం అవుతుంది. "వెబ్ సిండికేషన్" అనే ప్రక్రియ ఇందుకు ఒక మంచి పరిస్కారం. ఈ ప్రక్రియ ద్వారా వార్తా వెబ్సైట్లు, వారి వద్ద ఉన్న తాజా వార్తలని పాఠకులకు తెలియ చేస్తాయి.

వెబ్ సిండికేషన్

సిండికేషన్ ప్రక్రియ ద్వారా, వెబ్సైట్లు వారి సైట్ లో ప్రస్తుతం ఉన్న సమాచార జాబితాను ఇక ప్రత్యేకమైన ఫైలులో ప్రచురిస్తాయి. ఇది ఒక ప్రత్యేకమైనటువంటి ఎక్స్.ఎమ్.ఎల్(XML) ఫైల్. ఈ ఫైలులో వార్తా సమాచారం అంతా ఉండదు. ఆ వార్తకు సంబందించిన కొన్ని విషయాలు మాత్రమే ఉంటాయి. వార్త ఉన్న వెబ్ పేజ్ అడ్రెస్, ప్రచురించిన తేది, సమయం, ఆ వార్తకు గురించి ఒక క్లుప్తమైన వివరణ వంటివి ఈ ఫైలులో ఉంటాయి. ఈ ఫైలును ఆర్.ఎస్.ఎస(RSS) లేదా ఆటమ్(Atom) స్టాడర్డ్స్ లో ప్రచురించవచ్చు. ఈ ఫైళ్ళని సాధారణంగా "ఫీడ్స్" అంటారు. ఇవి .xml, .rss, .rdf లేదా .atom అనే ఫైల్ నేమ్ ఎక్టెన్షన్ లతో ఉంటాయి. ఈ ఫీడ్స్ ఒక వార్తా వెబ్సైట్లుకు మాత్రమే పరిమిత కాదు, సమాచారాన్ని తరచు update చేసే వెబ్ బ్లాగ్ లకి కూడా లభ్యమౌతాయి. అనేక వార్తా sources నుంచి వార్తలను జమ చేసే గూగుల్, యాహూ న్యూస్ వంటి సేవలకు కూడా ఈ ఫీడ్స్ ఉంటాయి.

ఫీడ్ రీడర్స్

వెబ్సైట్లు ప్రచురించిన ఆర్.ఎస్.ఎస(RSS) ఫైల్లని వాడు కోవటానికి పాఠకులు ఫీడ్ రీడర్ సాఫ్ట్వేర్ని వాడకోవలసి ఉంటుంది. చాలా సార్లు మీరు వార్తా వెబ్సైట్లులో RSS, XML లేదా Atom <<<<put images here>>>> అని కనిపించే చిత్రాలని వెబ్ పేజిలో చూసుంటారు. ఈ చిత్రాలు నిజానికి ఆర్.ఎస్.ఎస (RSS) లేదా ఆటమ్(Atom) ఫైళ్ళకి వెబ్ లింక్స్. ఫీడ్ రీడర్ సాఫ్ట్వేర్ లో, ఈ లింక్ ను వాడి ఒక కొత్త ఫీడ్ subscription ను స్రుష్టించ వచ్చు. అలా subscribe చెసుకున్న ఫీడ్స్ ను, ఫీడ్ రీడర్ లో చూడవచ్చు. వెబ్సైట్లో కొత్త వార్తలు ప్రచురించినప్పుడు, ఫీడ్ లో ఆ మార్పులు జమ అయ్యి, మన ఫీడ్ రీడర్ లో ఆ వార్తలు కనిపిస్తాయి. ఇలా చాలా వెబ్సైట్లు ఫీడ్స్ ను ఫీడ్ రీడర్ లో జత చేయవచ్చు. ఈ ఫీడ్స్ని మనకు కావలిసినటువంటి విధంగా అమర్చుకోవచ్చు.

విండోజ్ ఆపరేటింగ్ సిస్టం వాడే వారికోసం, ఫీడ్ ఎన్ రీడ్ (Feed'n Read, http://fnr.sourceforge.net/), బ్లాగ్మేట్రిక్స్ జాగర్ (BlogMatrix Jaeger, http://www.blogmatrix.com/), మోజిలా థండర్బర్డ్ (Mozilla Thuderbird, http://www.mozilla.com/thunderbird) అనే ఫీడ్ రీడర్ సాఫ్ట్వేర్లు ఫ్రీగా డౌన్లోడ్ చెసుకోవడానికి ఉన్నాయి. గ్నూ/లినక్స్ ఆపరేటింగ్ సిస్టంపై లైఫరియా (liferea, http://liferea.sourceforge.net/), మోజిలా థండర్బర్డ్ సాఫ్ట్వేర్లను వాడుకోవచ్చు. ఈ సాఫ్ట్వేర్లను పాఠకులు వారి సిస్టంపై ఇన్స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. అలా చేయటం అవసరం లేకుండా, ఇంటర్నెట్ లొనే ఫీడ్స్ ను జమ చేసుకునేందుకు, వెబ్ ఫీడ్ రీడర్స్ కూడా ఉన్నయి. గూగుల్ రీడర్ (Google Reader, http://reader.google.com/), న్యూస్గటోర్ (NewsGator, http://www.newsgator.com/), బ్లాగ్లైన్స్ (BlogLines, http://www.bloglines.com/), నూస్బర్స్ట్ (NewsBurst, http://www.newsburst.com/) వెబ్సైట్లులో మన ఫీడ్స్ ని అమర్చుకోవచ్చు. అంతే కాదు, మనం చాలా సధారణంగా వాడే యాహూ, జీమైల్ లో కూడా ఫీడ్స్ ని జత చెయవచ్చు. ఇందుకు మై యాహు (http://my.yahoo.com), లెదా జీమైల్ వెబ్క్లిప్స్ (Webclips) సౌకర్యాన్ని ఉపయోగించండి.

మాక్ ఓఎస్ వారి సఫారి, మోజిలా ఫైర్ఫాక్స్ వెబ్ బ్రౌజర్ల లో కూడా ఆర్.ఎస్.ఎస (RSS) ఫీడ్స్ చదవతానికి వసతులు ఉన్నయి. మోజిలా ఫైర్ఫాక్స్ బారౌజర్

లో, ఈ ఫీడ్స్ ని, "లైవ్ బుక్మార్క్" అనే సౌకర్యం ద్వారా బుక్మార్క్ చెసుకొని చదువుకోవచ్చు. ఈ బ్రౌజర్ కు, ఆగ్రిగ్8 (Aggreg8, http://www.aggreg8.net/), న్యూస్మాన్స్టర్ (NewsMonstor, http://newsmonstor.org/), సేజ్ (Sage, http://sage.mozdev.org/) లాటి బ్రౌజర్ ఎక్స్టెన్షన్స్ కలవు. ఈ ఎక్స్టెన్షన్స్ ఇన్స్టాల్ చేసుకుంటే బ్రౌజర్ ని ఫీడ్ రీడర్ గా కూడా వాడుకోవడానికి వీలుంటుంది.

ఫీడ్ సెర్చ్ ఇంజన్స్
ఫీడ్స్టర్ (Feedster, http://www.feedster.com/), బ్లాగ్డిగ్గర్ (Blogdigger, http://www.blogdigger.com/) వంటి సెర్చ్ ఇంజన్లు, న్యూస్, బ్లాగ్స్ కు సంబందించిన ఆర్. ఎస్. ఎస (RSS) ఫీడ్స్ లోని సమాచారం ఆధారంగా శోధన జరుపగలవు. ఈ సెర్చ్ ఇంజన్స్, శోధన ఫలితాలలో వార్తా విశేషం ఉన్న వెబ్ పేజితో పాటు, దాని ఫీడ్ ని కుడా చూపిస్తాయి. ఇలా, ఈ ఫీడ్ సెర్చ్ ఇంజన్స్ పాఠకులకు, వారికి ఆసక్తి కలిగించే ఫీడ్స్ వెతుక్కోవడానికి ఉపయోగపడతాయి.

సిండికేటెడ్ ఫీడ్స్, ఇంటర్నెట్ లో తరచూ మారే సమాచారాన్ని తెలుసుకునేందుకు ఒక సులువైన పద్ధతి. ఈ పద్ధతి కొత్తగా అనిపించినా, దీనిని వాడటం, అలవాటు చేసుకోవటం చాలా సులువు. ఈ ప్రక్రియ ద్వారా, మనం మనకి ఆసక్తి గల విషయాల గురించి ప్రచురితమైన వార్తలను miss అవ్వకుండా తెలుసుకోవచ్చు. మన సమయానికి అనుగుణంగా, ఆ వార్తలను ఎప్పుడైనా వీక్షించవచ్చు. ఇది ఇంటర్నెట్ లోని సమాచారాన్ని తెలుసుకునేందుకు సరైన పద్ధతి.